## రైతులను మభ్యపెడుతున్నరు..



చిట్యాల, నవంబర్ 20 : కాంగ్రెస్ నాయకులు ఎన్నికల్ల లబ్ధిపొందడానికే రైతులను మభ్య పెడుతున్నరు. వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు రైతులను పట్టించుకున్నదే లేదు. విత్తనాలు, ఎరువులు మొదలుకొని పంటలు అమ్మడానికి కూడా రైతులు అరి గోస పడ్డరు. పదేళ్లుగా రైతుల మేలుకోరే ప్రభుత్వం ఉన్నది. సీఎం కేసీఆర్ కార ణంగా రైతులు సంతోషంగా బతుకుతున్నరు. ప్రభుత్వం అందిస్తున్న 24 గంటల కరెంట్‌తో 3 హెచ్‌పీ, 5 హెచ్‌పీ మోటర్ల కింద రెండు పంటలు సాగు చేస్తున్నరు. కాంగ్రెసోళ్లు మూడు గంటలు చాలు అంటున్నరు. 10 హెచ్‌పీ మోటర్లతోని నీరం దించాలంటున్నరు. రేవంత్‌రెడ్డికి ఎవుసం అసలు తెల్వదనుకుంట.

**- ముదిగొండ నాగరాజు, రైతు, ధర్మారావుపల్లి, చిట్యాల**

## ధరణిని అలాగే ఉంచాలి



మహాముత్తారం, నవంబర్ 20 : రైతులు రెవెన్యూ ఆఫీసుల చుట్టూ పట్టా కోసం తిరగకుండా ఉండేందుకు సీఎం కేసీఆర్ ధరణి పోర్టల్‌ను తీసుకు రావడం వల్ల చాలా మేలు జరిగింది. గతంలో పట్టా కోసం అధికారులను బతిమిలాడిన పని అయ్యేది కాదు. ఇప్పుడు భూమి కొనడం, అమ్మడం ఇట్టే జరిగిపోతున్నది. పట్టా నకలు కూడా ఆన్‌లైన్‌ల్లో క్షణాల్లో కొనుగోలు చేసిన వ్యక్తి మీదికి అస్తాంది. ధరణి రద్దైతే రైతులకు చాలా ఇబ్బందైతది. మళ్లీ పాత పద్ధతి అయితే రైతులు వాళ్లను, వీళ్లను బతిమిలాడాల్సి అస్తది. ఎనుకటి తీరుగా చేతితో రాసే పట్టాలైతే అవకతవకలు జరిగి రైతులు గోస పడుతరు. అందుకని ధరణి సేవలు అలాగే ఉంచాలి.

**- ఆవుల రాజేందర్, కేశాపూర్, మహాముత్తారం**



# కాంగ్రెస్‌కు ఓటేస్తే దందాల రాజ్యమే

- 60 ఏళ్లలో చేయలేదు.. ఇప్పుడేం చేస్తుంది
- దేవుడిపై రాజకీయాలు చేయడానికి సిగ్గుండాలి
- మరోసారి ఆశీర్వదిస్తే.. మరింత అభివృద్ధి
- ఇంజినీరింగ్ కళాశాల, ఐటీ టవర్ తీసుకువస్తా
- నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తా
- బీఆర్‌ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి

కృష్ణకాలనీ, నవంబర్ 20 : కాంగ్రెస్‌కు ఓటేస్తే దందాల రాజ్యం వస్తుందని బీఆర్‌ఎస్ భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. పార్టీ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్, 24, 25 వార్డుల కౌన్సిలర్లు శిరుప అనిల్, సజ్జనపు స్వామి ఆధ్వర్యంలో సోమవారం భూపాలపల్లి పట్టణంలోని ఆయా వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటువేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా కారల్ మార్క్స్ కాలనీ మహిళలు మంగళహారతులతో గండ్రకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూపాలపల్లికి ఎదుగుదలకు నాంది పలికింది కారల్‌మార్క్స్ కాలనీనే అన్నారు. ఈ కాలనీ భూములన్నీ సీలింగ్ భూముల కింద ఉంటే తాను ముందుండి పేద ప్రజలు ఇండ్లు నిర్మించుకునేందుకు సహాయ సహకారాలు అందించానన్నారు. బతుకుదెరువు కోసం వచ్చిన పేదలకు బతుకునిచ్చిన భూపాలపల్లి 15 ఏండ్ల కాలంలో ఎనలేని అభివృద్ధి సాధించిందన్నారు.



కారల్ మార్క్స్ కాలనీలో మాట్లాడుతున్న గండ్ర వెంకటరమణారెడ్డి

తాను ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం రూ. 100 కోట్లతో కాలనీల్లో మంచినీటి సమస్య తీర్చానన్నారు. పట్టణ ప్రగతి కింద రోడ్లు, డ్రైనేజీలు, స్పోర్ట్స్ కాంప్లెక్స్, పార్కులు, వైకుంఠధామాలు, ఓపెన్ జిమ్‌లు నిర్మించి భూపాలపల్లి పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దానన్నారు. ఇప్పటికే సుభాష్ కాలనీ, యాదవ కాలనీ, కృష్ణకాలనీల్లో 76 జీవో ద్వారా వేయికి పైగా ఇండ్ల పట్టాలిప్పించానని, కారల్ మార్క్స్ కాలనీ ప్రజలకు 58,59 జీవో కింద ఇంటి స్థలాలను రెగ్యులరైజ్ చేయాలని కోరారని, తాను గెలిచిన వెంటనే ఆ పని చేసాన్తని హామీ ఇచ్చారు. రామప్ప కాలనీలో 1000, పట్టణంలో ఇండ్లులేని నిరుపేదలకు మరో 1000 డబుల్ బెడ్రూం ఇండ్లు ఇచ్చానన్నారు. బైపాస్ రోడ్డు పనులను త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. కాంగ్రెస్ నాయకులు మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నారనీ, ఒక్కసారి జడ్పీటీసీగా గెలిచి పేద ప్రజల నోటికాడి రేషన్ బియ్యం అమ్ముకొని అక్రమంగా డబ్బులు సంపాదించిన కాంగ్రెస్ నాయకుడు తనమీద ఆరోపణలు చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. 60 ఏండ్ల కాలంలో అభివృద్ధి చేయని కాంగ్రెస్ ఇప్పుడేమి చేస్తుందని ప్రశ్నించారు. అధికారమిస్తే భూపాలపల్లిని దోచుకోవడానికి కాంగ్రెస్ నేత ఎదురుచూస్తున్నాడన్నారు. దేవుడిపై ఉన్న భక్తితో జీఎంఆర్‌ఎం ట్రస్ట్ ద్వారా వేంకటేశ్వర స్వామి గుడిని నిర్మిస్తే దానిపై చిల్లర రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులకు దేవుడే సరైన బుద్ధి చెప్తాడన్నారు. మరోసారి ఆశీర్వదిస్తే భూపాలపల్లికి ఇంజినీరింగ్ కళాశాల, హైదరాబాద్ తరహాలో ఐటీ టవర్‌ను తీసుకొస్తానని, పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తానని, స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంను ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి, వైస్ చైర్మెన్ కొత్త హరిబాబు, పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్, కౌన్సిలర్లు జక్కం రవి కుమార్, నూనె రాజు, పానుగంటి హారికా శ్రీనివాస్, ఎడ్ల మౌనికా శ్రీనివాస్, మేకల రజితా మల్లేశ్, కేవీ అశోక్, మెండు దేవేందర్, రాజేశ్‌నాయక్, కుమార్ రెడ్డి, ఇర్ఫాన్, పైడిపెల్లి సమ్మయ్య, షబ్బీర్ ఖాన్, సమ్మయ్య, నిరంజన్, సదానందం తదితరులు పాల్గొన్నారు.



పోలింగ్ బూత్‌ను పరిశీలిస్తున్న స్పెషలాఫీసర్ హరిప్రసాద్

## సమస్యాత్మక బూత్‌లలో వెబ్‌కాస్టింగ్

### మండల స్పెషలాఫీసర్ హరిప్రసాద్

శాయంపేట,నవంబర్ 20 : అసెంబ్లీ ఎన్నికల్లో సమస్యాత్మక పోలింగ్ బూత్‌లలో వెబ్‌కాస్టింగ్ చేపట్టనున్నట్లు మండల స్పెషలాఫీసర్ హరిప్రసాద్ తెలిపారు. మండలంలోని నేరేడుపల్లి, రాజుపల్లి, కాట్రపల్లి గ్రామాల్లో తహసీల్దార్ సుభాషిణితో కలిసి సోమవారం పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని సగం గ్రామాలు సమస్యాత్మకంగా ఉన్నట్లు చెప్పారు. క్కడైతే అల్లర్లు జరిగే అవకాశాలున్నాయో అలాంటి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కెమెరాను అమర్చి రికార్డింగ్ చేస్తామని చెప్పారు. ఇందుకు ప్రతి పోలింగ్ కేంద్రంలో తప్పనిసరిగా విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పోలింగ్ నాటికి విద్యుత్ కనెక్షన్ ఇచ్చేలా స్థానిక పంచాయతీ కార్యదర్శులకు సూచించినట్లు చెప్పారు. అలాగే పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. వికలాంగులు ఓటేసేలా ర్యాంపులు ఉండాలన్నారు. టాయిలెట్స్ సౌకర్యం, పోలింగ్ కేంద్రం చుట్టూ ప్రహరి ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ సిబ్బందికి విద్యుత్ సౌకర్యం ఉండేలా చూడాలన్నారు. ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శి రాజు, తదితరులున్నారు.



కృష్ణకాలనీ : కాశింపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు



భూపాలపల్లి రూరల్ : రాంనగర్‌లో..



రేగొండ : ప్రచారంలో బీఆర్‌ఎస్ శ్రేణులు



చిట్యాల : సీఆర్‌పల్లిలో జడ్పీటీసీ సాగర్ ప్రచారం

# ఊరూరా బీఆర్‌ఎస్ ప్రచార జోరు

- గడపగడపకూ వెళ్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు
- కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థన
- గండ్రను గెలిపించాలని వినతి

కృష్ణకాలనీ, నవంబర్ 20 : బీఆర్‌ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కోరుతూ భూపాలపల్లి మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో నాయకులు సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 1వ వార్డు గడ్డిగానిపల్లి, సెగ్గంపల్లిలో చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి, 12వ వార్డులో వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, 8, 27 వార్డుల్లోని జవహర్ నగర్, హైటెక్, జయశంకర్, రెవెన్యూకాలనీల్లో ఫ్లోర్ లీడర్ గండ్ర హరీశ్ రెడ్డి, 8వ వార్డు కౌన్సిలర్ నూనె రాజు, 2వ వార్డు ఫక్కీరుగడ్డ, 14వ వార్డు జంగేడు, 18, 19, 30 వార్డుల్లోని గాంధీనగర్, ఎల్‌బీ నగర్, రెడ్డికాలనీ, 20, 21వార్డుల్లోని శాంతినగర్, హనుమాన్‌నగర్, 26వ వార్డు టీ–2 క్వార్టర్స్‌లో కౌన్సిలర్లు ఆకుదారి మమతా రాయమల్లు, ధార పూలమ్మ, నాగుల శిరీషా దేవేందర్‌రెడ్డి, మాడ కమలా లక్ష్మారెడ్డి, జక్కం రవి కుమార్, పానుగంటి హారికా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. 5, 6 వార్డుల్లోని యాదవ కాలనీ, కృష్ణకాలనీల్లో ఇన్‌చార్జి పైడిపెల్లి రమేశ్, 6వ వార్డు కౌన్సిలర్ ఎడ్ల మౌనికా శ్రీనివాస్, 7వ వార్డు సీ–2 క్వార్టర్స్‌లో ఇన్‌చార్జి రత్నం సమ్మిరెడ్డి, 13వ వార్డు కాశింపల్లిలో పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్ యాదవ్, స్థానిక కౌన్సిలర్ మంగళపెల్లి తిరుపతి, 15, 28 వార్డుల్లోని కాకతీయ కాలనీ, ఇందిరానగర్, ఎండీ క్వార్టర్స్‌లో ఇన్‌చార్జిలు బండారి రవి, బీబీ చారి ప్రచారంలో పాల్గొన్నారు. కార్యక్రమాల్లో గుమ్మడి భాగ్యలక్ష్మి, మాడ హరీశ్ రెడ్డి, రడపాక రమేశ్, బండారి సంపూర్ణ రవి, ఎండీ అఫ్జల్, దొంగల ఐలయ్య, బుర్ర రాజు, సింగన వేణి చిరంజీవి యాదవ్, తాటి అశోక్, మోకిడి అశోక్, గండి శ్రీనివాస్, పెసరు నాగరాజు, బేతు రమేశ్, రేణుకుంట్ల రాజేందర్, శ్యామ్, మధూకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**పట్టణంలో..**

భూపాలపల్లి రూరల్ : బీఆర్‌ఎస్ భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డికి మద్దతుగా భూపాలపల్లి మున్సిపాలిటీలోని 9,10, 16, 17, 22, 29 వార్డుల్లో సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కారుగుర్తుకు ఓటు వేసి గండ్రను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు మ్యానిఫెస్టోను వివరించచారు. కార్యక్రమంలో 17వ వార్డు కౌన్సిలర్ ముంజంపెల్లి మురళీధర్, 16, 29 వార్డుల ఇన్‌చార్జిలు బైరెడ్డి లక్ష్మారెడ్డి, అల్లూరి కుమార్, 22వ వార్డు అధ్యక్షుడు కట్కోజుల రాజు, పందిల్ల రమేశ్, బుర్ర సదానందం, గోగుల శ్రీనివాస్ రెడ్డి, దాసరి బ్రహ్మారెడ్డి, కట్ట నరసింహాచారి, నేర్పాటి రజిత, అనిత, మాధవి, భూక్యా శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

**రేగొండలో..**

రేగొండ : బీఆర్‌ఎస్ భూపాలపల్లి అభ్యర్థి గెలుపు కోరుతూ రేగొండ, గోరికొత్తపల్లి మండలాల్లోని గ్రామాల్లో పార్టీ మండలాధ్యక్షులు అంకం రాజేందర్, మటిక సంతోష్, రేగొండ టౌన్ అధ్యక్షుడు కోలెపాక భిక్షపతి ఆధ్వర్యంలో జిల్లా నాయకులు మోడెం ఉమేశ్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్‌రావు, కుందూరు విద్యాసాగర్‌రెడ్డి సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ప్రచారంలో సామాల పాపిరెడ్డి, మైస సుమలత, భిక్షపతి, కేసిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, ఐలు శ్రీధర్‌గౌడ్, ఎంఏ హమీద్, కొల్గూరి రాజేశ్వర్‌రావు, పేరాల ప్రశాంత్‌రావు, సమ్మయ్య, కిరణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**చిట్యాలలో..**

చిట్యాల : బీఆర్‌ఎస్ భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపే లక్ష్యంగా మండల నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారు. సోమవారం చింతకుంటరామయ్యపల్లిలో జడ్పీటీసీ గొర్రె సాగర్, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ రవీందర్‌రావు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలతోపాటు మ్యానిఫెస్టోను గడపగడపకూ వివరించారు. కారు గుర్తుకు ఓటేసి గండ్రను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. అలాగే నైన్‌పాకకు చెందిన కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు రామగిరి రాజు, యూత్ నాయకులు యాదండ్ల గణేశ్‌యాదవ్ బీఆర్‌ఎస్‌లో చేరగా సాగర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఈర్ల మల్లక్క, పువ్వాటి వెంకటేశ్వర్లు, బుట్టి ఉపేందర్‌తదితరులు పాల్గొన్నారు.